## మల్లన్న సన్నిధిలో భద్రత ఏర్పాట్లు పటిష్టం

**కొమురవెల్లి, డిసెంబరు 28,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేస్తున్నారు. ఆదివారం దేవాలయం పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా పోలీసు అధికారులు పర్యవేక్షణ చేపట్టారు. ఈ సందర్భంగా అవుట్‌పోస్ట్ వద్ద చేర్యాల సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్‌లు ప్రత్యక్షంగా పరిస్థితిని పరిశీలిస్తూ భద్రతా చర్యలను సమన్వయం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.



అవుట్ పోస్టు వద్ద సిసి కెమెరాలను పర్యవేక్షిస్తున్న పోలీసు అధికారులు

# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త



## కబడ్డీ కప్పును కైవసం చేసుకున్న లక్ష్మీసాగర్ జట్టు

**పుల్‌కల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దారెడ్డిపేటలో నిర్వహించిన అండర్ 17 కబడ్డీ క్రీడా పోటీలు క్రీడాకారుల, యువకుల కేరింత మధ్య ఘనంగా పూర్తయ్యాయి. ఆదివారం ఉదయం టోర్నమెంట్‌ను మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లన్నగారి దుర్గారెడ్డి ప్రారంభించారు. పెద్దారెడ్డిపేట కబడ్డీ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నమెంట్‌లో ఆయా గ్రామాలకు చెందిన 8 జట్టు కప్పు కోసం ఆదివారం తలపడ్డాయి. ఫైనల్ పోటీలో లక్ష్మీసాగర్, పెద్దారెడ్డిపేట జట్లు తలపడగా లక్ష్మీసాగర్ జట్టు విజేతగా నిలిచింది. టోర్ని విజేతగా నిలిచిన లక్ష్మీసాగర్ జట్టుకు మండల కాంగ్రెస్ నాయకులు తలారి అంజయ్య ట్రోఫీని అందించి అభినందించారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ ఆర్ రామచంద్రారెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, గోవర్ధన్, పెద్దగొల్ల సుభాష్, పొట్టిపల్లి నారాయణ, పర్వగారి రాజమల్లేశం, గాండ్ల సంతోష్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ మ్యాతరి మల్లేశం, ఎర్ర సురేందర్ తదితరులు పాల్గొన్నారు.


కబడ్డీ పోటీలో విజేతగా నిలిచిన లక్ష్మీసాగర్ జట్టు

## ప్రాణాలైనా ఇస్తాం
### -కాలుష్య పరిశ్రమలు రానివ్వం

**న్యాల్‌కల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** నిండు ప్రాణాలైనా ఆర్పిస్తాం కాని కాలుష్య కర్మాగారాన్ని మాత్రం ఎట్టి పరిస్థితిలో రానివ్వమని రైతులు తెగేసి చెప్పారు. మండల పరిధిలోని మల్గి గ్రామంలో ఏర్పాటు చేయదలచిన శ్రీ ఆశా ఆల్డిహైడ్స్ అండ్ అడ్హెసివ్స్ ప్రయివేటు లిమిటెడ్ పరిశ్రమ ఏర్పాటుపై గ్రామ సర్పంచ్ అమినాబి ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ సభను నిర్వహించారు. గ్రామ సభలో గ్రామ సర్పంచ్ తనయుడు షౌకత్ అలీ, ఉప సర్పంచ్ మంగళ మామిడి, తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటి (టిపిజెఎసి) జిల్లా అధ్యక్షులు వై అశోక్‌కుమార్, ప్రతినిధి ఆర్ లక్ష్మి, డప్పూర్ సర్పంచ్ కిరణ్‌గౌడ్, రైతులు, నాయకుఉలు మారుతి, సంజీవరెడ్డి, సిద్దన్నపాటిల్, దామరగిద్ద అజిముద్దీన్, రాజు బడక, మహేష్‌రెడ్డి బెల్లాపూర్, నిల్ మల్గి, పాతల్‌బోడి మొగులప్ప, జైపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, భోజనాథ్, ఔటి మల్లప్ప, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్‌లు,



మహిళలు, యువకులు, రైతులు పాల్గొని కాలుష్య కర్మాగారం ఏర్పాటును ముక్తకంఠంతో వ్యతిరేకించారు. ఈ సందర్భంగా తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటి (టిపిజెఎసి) జిల్లా అధ్యక్షులు వై అశోక్‌కుమార్, ప్రతినిధి ఆర్ లక్ష్మిలు మాట్లాడుతూ నెలకు 6వేల టన్నుల ఫార్మల్డిహైడ్, 3750 టన్నుల రిసిన్ల తయారీతో గాలి, నీరు పూర్తిగా విషతుల్యమవుతుందని, ఫలితంగా ప్రజలు, మూగజీవాలు అనారోగ్యాలకు గురై మృత్యువాత పడటం తథ్యమని ఆందోళన వ్యక్తం చేశారు. జనవరి 3వ తారీఖున నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని కర్మాగారం ఏర్పాటును వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు.

## ముక్కోటికి వేళాయెరా..
### రేపు ఉత్తర వైకుంఠ ద్వార దర్శనం- వేంకటేశ్వరాలయంలో భారీ ఏర్పాట్లు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని మోహినీపురలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 30న ముక్కోటి ఏకాదశి ఉత్తర వైకుంఠద్వార దర్శనము సందర్భంగా భక్తుల సౌకర్యార్థం భారీ ఏర్పాట్లు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే పరిస్థితులు ఉండడంతో ఏలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించడంతో విద్యుత్ వెలుగులతో ఆలయం దేదీప్యమానంగా భక్తులను ఆకర్షిస్తుంది. లక్షకుపైగా మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనాలు వేస్తున్నారు. స్వామి వారి దర్శనం కోసం బ్యారికేడ్లు ఏర్పాట్లు చేశారు. చలవ పందిళ్లు, మంచీనీటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 30న మంగళవారం ఉదయం 4 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం ప్రారంభం అవుతుంది. అదే రోజు స్వామి వారికి ప్రత్యేక అలంకరణలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. ఉదయం 4 గంటల నుంచి రాత్రి 10.30 వరకు



దర్శనం చేసుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేయనున్నారు. ఎలాంటి తొక్కిసలాట జరగకుండా సులుభంగా దర్శనం చేసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ధనుర్మాసోత్సవాలు జనవరి16 వరకు వైభవంగా కొన సాగుతాయని ఆలయ అధికారులు, అర్చకులు తెలిపారు. ప్రతి రోజు తిరుప్పావై సేవ, ప్రాత:కాల ఆరాధన, పాశురానుసంధానం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనకు జరగకుండా పటిష్టమైన పోలీసు



బందో బస్తు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్తర వైకుంఠ ద్వారా దర్శనం చేసుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అధికారులు తెలిపారు.

## బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు రాం రాం
### హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 28,ప్రభాతవార్త:** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువత ఆదివారం చింతల కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సమక్షంలో ఆయా పార్టీలకు రాజీనామాలు చేసి బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్‌లో చేరిన వారికి హరీష్‌రావు గులాబీ కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో కష్టపడి పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో పయ్యావుల రాజయ్య, పయ్యావుల కొమురయ్య, పయ్యావుల యాదగిరి, బైరి యాదగిరి, చింతల రాజు, జంపల్లి దేవరాజు, జక్కుల శివ, జిట్ట పరశురాములు, జిట్ట రాజు, బాకీ మల్లేశం, బంగారు కనకయ్య,జిట్ట


హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న దృశ్యం

కర్ణాకర్, బుట్టి ప్రభాకర్, నీల స్వామి, చిన్నోజి వేణు, చిన్నోజి నవీన్, ఏదే సందీప్, రేపాక శ్రీకాంత్, వరికోలు హరిప్రసాద్, మహమ్మద్ అన్వర్‌పాషా, ఐరేని భరత్, సంపంగి ప్రశాంత్, రాగం లక్ష్మణ్, రాగం మహేష్, జిట్ట నవీన్‌లు ఉన్నారు.

## టేక్మాల్‌లో బెల్టు షాపుల జోరు.. జనం బేజారు..

- మద్యం మత్తులో పల్లెలు.. మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు.
- 24 గంటలు మద్యం అమ్మకాలు.. చోద్యం చూస్తున్న అధికార గణం
- బెల్ట్ షాపులో జోరు.. ఎవరు పట్టించుకోరు..
- సామాన్యుల జేబులకు చిల్లు...వైన్స్‌గల్లలు పుల్లు..!!

**టేక్మాల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** పల్లెల్లో ప్రశాంతత నెలకొనే సమయంలో అక్రమ మద్యం మత్తులో లిక్కర్ బాబుల హడావుడితో ఊళ్ళన్ని ఊగుతున్నాయి. అక్రమ మద్యం ఏరులై పారుతున్న పట్టించుకునే నాధుడే లేరని చెప్పాలి. అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా గల్లీకో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తూ అందినకాడికి దండుకుంటోంది. టేక్మాల్ మండలంలో 29 గ్రామా పంచాయితీలున్నాయి. అందులో రెండు మూడు గ్రామాలు మినహాయించి ఆయా గ్రామాల్లోన నివాస గృహాలు, చిన్న చిన్న కిరాణా షాపుల్లో నూ కావలసినంత మద్యం దొరుకుతోంది. బెల్టు షాపుల్లో 24 గంటలు మద్యం అందుబాటులో ఉంటోంది. ఎప్పుడంటే అప్పుడు...ఏ బ్రాండ్ అంటే ఆ బ్రాండ్ వైన్‌షాపుల మాదిరి ఇళ్లలోనే లభ్యం అవుతోంది. కిలోమీటర్ల మేర దూరంలోని వైన్ షాపులకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఐదో, పదో ఎక్కువిస్తే ఇంటి పక్కనే మద్యం దొరుకుతోంది. వైన్ షాపులకు అనుబంధంగా..మద్యం విక్రయాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో వైన్ షాపుల నిర్వాహకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. టేక్మాల్ ఒక్కో వైన్ షాపు పరిధిలో కనీసం 30 చొప్పున బెల్టు షాపులు అనుబంధంగా పని చేస్తున్నాయి. తమ టార్గెట్లు చేరుకొనేందుకు బెల్టు షాపులను ఏర్పాటు చేయిస్తూ, అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా వైన్‌షాపుల నిర్వాహకులే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వైన్‌షాపుల నుంచి ఎమ్మార్పీ ధరలకు కొనుగోలు చేస్తున్న బెల్టు షాపుల నిర్వాహకులు ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.30 నుంచి 40 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా బెల్టు షాపులు



దర్శనమిస్తున్నాయి. అక్రమంగా సిట్టింగ్‌లు ఏర్పాటు...బెల్టు షాపుల్లో సిట్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నా పట్టించుకొనేవారు లేరు. ఆహార పదార్థాలు తయారు చేస్తూ మందుబాబులకు అందజేస్తున్నారు. బెల్టు షాపుల మధ్య పోటీ పెరగడంతో కస్టమర్లను ఆకర్షించేందుకు ఇళ్లలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్ల మాదిరిగా బెల్టు షాపుల్లో చికెన్, మటన్, గుడ్లు, ఆమ్లేట్, తదితర ఆహార పదార్థాలను వండి అందజేస్తున్నారు.

**మాముళ్ల మత్తులో అబ్కారీశాఖ...**
విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్నా అబ్కారీశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల నిర్లిప్తతతో మద్యం కల్తీ కూడా జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా బెల్టు షాపుల్లో మద్యం కల్తీ విపరీతంగా జరుగుతున్నట్లు ఆరోపణలున్నాయి. కల్తీ మద్యం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది. అయినా అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. వైన్ షాపులు, బెల్టు షాపుల నుంచి మామూళ్లు అందుకుంటున్న అబ్కారీశాఖ అధికారులు మద్యం మత్తులో జోగుతున్నారనే బహిరంగ ప్రచారం జరుగుతోంది.

### ఇవ్వకుంటే ఇబ్బందులకు గురి చేస్తామని బెదిరింపులు

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 28, ప్రభాతవార్త :** మద్యం దుకాణాల యజమానులకు కౌన్సిలర్ల మాముళ్ళ బెదిరింపులు తలనొప్పిగా మారినట్లు తెలుస్తుంది. సిద్దిపేటలో కొందరూ కౌన్సిలర్లు మా మాముళ్ళు ఇవ్వరా అంటూ కొత్త దందాకు తెరలేపినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. జిల్లా కేంద్రంలో డిసెంబరు 1 నుంచి నూతన వైన్స్ దుకాణాలు ప్రారంభించిన విషయం తెలిసిందే!

కొత్తగా వైన్స్ దుకాణాలు ప్రారంభించి రోజులు గడవక ముందే పలువురు కౌన్సిలర్లు తమ వార్డులలో మద్యం దుకాణం ప్రారంభించావు మా మాముళ్ళు ఇవ్వవని బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తుంది. తమకు మాముళ్లు ఇవ్వకుంటే మున్సిపల్ అధికారులతో చెప్పి ఇబ్బందులకు గురి

## మద్యం దుకాణాల యజమానులకు
## కౌన్సిలర్ల మామూళ్ళ వేధింపులు..?

చేస్తామని కౌన్సిలర్లు వేధింపులకుపాల్పడుతుండడంతో వైన్స్ యజమానాలు తలలు పట్టుకుంటున్నట్లు సమాచారం. వైన్స్ దుకాణాలు ప్రారంభించిన యజమానులు ఆయా వార్డుల పరిధిలోని కౌన్సిలర్ల బెదిరింపులతో ఆవేదనకు గురవుతున్నట్లు సమాచారం. మాముళ్ళ కోసం వేదిస్తున్న సదరు కౌన్సిలర్ల అగడాలకు కళ్లెం వేయాలని వైన్స్ యజమానులు కోరుతున్నారు.

## కలకలమ్మ చెరువు శిఖం భూమి కబ్జా
### పట్టించుకొని అధికారులు
### విస్మయం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**కొండపాక, డిసెంబరు 28, ప్రభాతవార్త :** సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా ప్రభుత్వ అవసరాల కోసం కాపాడాలంటు ఒకవైపు అధికారులను అదేశిస్తుండగానే, మరో వైపు చెరువు శిఖం భూమిని దర్జాగా కబ్జా చేసి ఇండ్ల నిర్మాణం చేపట్టిన సంబంధిత అధికారులు పట్టించుకొకుండా నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో ప్రజలు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని రామునిపల్లి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు కుకునూరుపల్లి కలకలమ్మ చెరువు శిఖం సర్వే నంబర్ 166లో 143 ఎకరాల 9 గుంటల భూమి ఉంది. అ చెరువు రామునిపల్లి గ్రామం వరకు విస్తరించి ఉండడంతో రామునిపల్లికి చెందిన కొంతమంది వ్యక్తులు చెరువు శిఖం భూమిని అక్రమించుకొని ఇండ్లు నిర్మించుకుంటున్నారు. ఈ విషయం సంబంధిత అదికారులకు తెలిసిన పట్టించుకోకపోవడంపట్ల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు మాముళ్ల మత్తులోపడి పట్టించుకోవడంలేదనే అరోపణలు కూడా ఘటుగా వినిపిసున్నాయి, శిఖం భూమిలో ఇండ్ల నిర్మాణాలకు పునాదులు తీసినప్పటి నుండి ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్న పూర్తి సమాచారం వార్త పత్రికల్లో కథనాలు ప్రచురితమైనప్పటికిని అధికారులు స్పందించకపోవడం వెనుక అంతర్యం ఎమిటని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. కంచయే చెను మేసై కాపాడేది ఎవరు అనే చందంగా అధికారుల తీరు తయారైందని ప్రజలు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సిఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో ప్రభుత్వ భూములను అక్రమించుకొని నిర్మించుకున్న పెద్దపెద్ద భవనాలను సైతం హైడ్రాను ఏర్పాటు చేసి నేల మట్టం చేసి ప్రభుత్వ భూములను కాపాడుతుండగా ఇక్కడ మాత్రం అధికారులు దానికి బిన్నంగా వ్యవహరించడం విశేషం, ఇప్పటికైన అదికారులు స్పందించి చెరువు శిఖం భూమిని కబ్జాకోరల నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## చరిత్ర ఘనం.... అభివృద్ధి శూన్యం..

**పాపన్నపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త :** వందల ఏళ్ళ చరిత్ర గల ఏడుపాయల ఆలయ చరిత్ర ఘనంగా ఉన్న.... అభివృద్ధి మాత్రం శూన్యంగా మారింది. భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లిగా విరాజిల్లుతున్న జగత్ జననికిసన్నిధికి లక్షలాదిగా తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని వెళుతూ ఉంటారు. అయితే అమ్మవారి దర్శించుకునేందుకు విచేసే భక్తులకు సౌకర్యాలు కల్పించాల్సిన దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆలయ ఆదా య వనరులపై ప్రత్యేకదృష్టి కేంద్రీకరించరే తప్ప భక్తులను పట్టించు కున్న పాపన పోవడం లేదన్న విమర్శలు మెండుగా ఉన్నాయి. ప్రతి ఏటా 10కోట్ల ఆదాయం సమకూరుతున్న భక్తులు విడిదిచేసేందుకు సరె ౖనసదుపాయాలు లేక పోవడంతో ప్రయివేటురెస్ట్‌రూమ్, విడిది గృహాలను సంప్రదిస్తుండడంతో ప్రయివేటు వ్యక్తులు భక్తుల భక్తిని అడ్డంపెట్టుకుని ఇష్టారీతిన దోచుకొని సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో అమ్మవారి దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు నిలువు దోపిడికి గురవుతున్నారు.

**..సొమ్ము ఒకరిది.... సోకు మరొకరిది..**
అమ్మవారికి భక్తులు మొక్కుల రూపేణ చెల్లించిన చెల్లింపులు సొమ్ము, ప్రతి ఏటా వివిధ క్రయ విక్రయాల వేలం పాటల ద్వారా కోట్లాది రూపాయలు, దాతల సహకారం తో నిర్మించి ఆలయానికి ఇచ్చిన విడిది గృహాల అద్దె సొమ్ము సొత్తు తోపాటు ప్రసాద, విక్రయాలు, ప్రత్యేక దర్శనాలు, దుకాణ సముదాయాల అద్దె సొత్తు, ప్రతి ఏటా ప్రభుత్వం జాతర నిర్వహణ ప్రత్యేక అభివృద్ధి నిధులు ఇలా చెబుతూ పోతే ప్రతి ఏటా 10కోట్ల ఆదాయం ఆలయానికి సమకూరుతుంది. అయితే ఆలయం ద్వారా భక్తుల సౌకర్యాల కల్పన కోసం ఇప్పటి వరకు ఒక్క రూపాయి వెచ్చించక పోవడం ఆలయ అధికారుల పనితనానికి నిదర్శనం కాగా ప్రతి నెల భక్తులు చెల్లించిన సొత్తు తోనే జీత భత్యాలు, ప్రయివేటు కాంట్రాక్టర్ లకు చెల్లింపులు చేసుకుంటు సొమ్ము ఒకరిది.. సోకు మరొకరిది గా కొనసాగిస్తున్నారు.

**..దాతల సహకారం... అభివృద్ధికి శ్రీకారం..**
దాతల సహకారం తోనే జగత్జననిక్షేత్రం దినదినాభివృద్ధికి శ్రీకారం చుట్టింది. ఎంతోమంది భక్తులు తమ కోరికలు తీర్చితే అతిథి గృహాలు, క్యూ లైన్లు, షెడ్డు లు, భవనాలు నిర్మించి ఇస్తామని మొక్కులు మొక్కుకుని ఇప్పటి వరకు సుమారు 60 వరకు భవనాలు నిర్మించి అమ్మవారి ఆలయానికి అప్పగించారు. దీంతో అమ్మవారి వద్దకు వచ్చి విడిదిచేసేందుకు ఈ భవనాలు ఎంతగానో ఉపయోగంలోకి వచ్చి భక్తులకు సౌకర్యాల నిలయాలుగా నిలిచి పోయి. క్షేత్ర అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి.

**..అద్దె ముద్దు.... సౌకర్యాలు వద్దు..**
భక్తులు మొక్కుల రూపేణ నిర్మించి ఆలయానికి ఇచ్చిన భవనాలు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల కు అద్దె సొత్తు సమీకరణ లకే పరిమిత మయ్యాయి తప్ప. భక్తులకుఆసౌకర్యాల నిలయాలుగా దర్శనమివ్వడమే కాకుండా భక్తుల విశ్వాసాన్ని కొల్లగొట్టేలా ఆలయ అధికారులు తీరు భక్తులకు నిరాశ నిస్పృహలకు గురిచేస్తుంది. ఏ పుణ్య క్షేత్రం వద్ద నైనా విడిది గృహాలు సౌకర్యాల నిలయాలుగా దర్శనమిస్తాయి. కానీ ఇక్కడ మాత్రం కేవలం ఆదాయ వనరుల అక్షయపాత్రగా నిలిచింది ఉదాహరణకు ఓ పుణ్య క్షేత్రం వద్ద అద్దె గదిని తీసుకునేందుకు ముందుగా ఆ ఆలయ కార్యాలయము లో సంప్రదించి గది బుక్ చేసుకుంటే కొంత సొమ్ము ముందుగా చెల్లించవల్సి వస్తుంది. భక్తులు ముందుగా విడిదిగృహం వద్దకు వెళ్ళి మొత్తం చెల్లింపులు చేసి అడ్వాన్స్‌గా చెల్లించిన సొత్తును కలిపిఅద్దెతీసుకునే నిబంధనలకు కట్టుబడి తీసు కుంటారు. కానీ ఈ ఆలయ ఇంచార్జీ ఇఓ మాత్రం కొత్తగా అద్దె విడిది గృహాల బుకింగ్ పేరున ఇష్టారీతిన అడ్వాన్స్ బుకింగ్ డబ్బులు తీసుకొని రసీదు ఇస్తున్నారేతప్ప. అద్దె చెల్లింపులలో కొత్త విధించక పోవడంతో భక్తులు నిర్మించి ఇచ్చిన విడిదిగృహాలతో రెట్టింపు అద్దెలు వసూలు చేస్తూ భక్తుల జేబులకు చిల్లులు కొడుతున్నారని భక్తులు వాపోతున్నారు.

**..ఇంచార్జీ పాలనతో ఇక్కట్లు..**
అంచెలంచెలుగా అభివృధి చెందుతున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ కు ఏటా 10కోట్ల ఆదాయం సమకూరుతున్న ఆలయానికి ఇంచార్జీ ఇఓ ల పాలనతో భక్తులు ఇబ్బందులు తప్పడం లేదు.



ఆలయం సి గ్రేడ్ నుండి ఏ గ్రేడ్ స్థాయికి వెళ్ళిన దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తుల మోలిక సదుపాయాలు కల్పన కళాలగే మిగిలింది. ఇక్కడకు వచ్చి ఇంచార్జి ఇఓ ఓ అసిస్టెంట్ కమిషనర్ స్థాయి అధికారి అయి ఉండి. ఆలయ అభివృద్ధికి చేయాల్సిన పనులపై. అవసరాల పై ఏ ఒక్క రోజు తమ సిబ్బంది తో కానీ స్థానిక ప్రజా ప్రతినిధులతో కానీ సమావేశాలు నిర్వహించిన పాపాన పోలేదన్న అపవాదులు మెండుగా ఉన్నాయి. గత రెండు ఏళ్ళ క్రితం మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఏడుపాయల పర్యటన లో ఏడుపాయల ఆలయానికి ప్రసాద్ దర్శన్ పథకాన్ని కేంద్ర నిధులు మంజూరు కోసం ప్రతి పాదనలు తయారు చేయించి ఇవ్వాలని ఇఓ ను ఆదేశించిన. ఎంపీ రఘునందన్‌రావు ఆదేశాలను ఖాతరు చేయకుండా. ఇప్పటివరకు ఆయన ప్రతిపాదన మాటగానే మిగిలింది. అంటే ఇఓ గారి ఆలయ అభివృద్ధిపై శ్రద్ధ ఏమేర ఉందో ఇట్టే పసిగట్టవచ్చు.

**..అసిస్టెంట్ కమిషనర్ బదిలీ.... దూరం భారం..**
దూరా భారంతో బదిలీ తన విధులకు న్యాయం చేయలేక పోతున్నానని తనను బదిలీ చేసి దూర భారం తగ్గించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నత అధికారులతో మొరపెట్టుకోవడంతో గత కొన్ని నెలల క్రితం మెదక్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్, ఇంచార్జ్ ఇఓ రంగారెడ్డి జిల్లాకు బదిలీ చేశారు. అయితే ఇక్కడి నుండి కేవలం అసిస్టెంట్ కమిషనర్‌స్థాయి పోస్టుకె బదిలీ అయి. ఇంక ఇంచార్జ్ ఇఓగా విధులు నిర్వహించేందుకు ఉత్సాహం చూపుతుండడం వెనుక దూర భారం ఇప్పుడు పడటం లేదా లేక ఇంకా ఏమైనా ఉన్నాయా అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఏడుపాయల ఆలయ అభివృద్ధితో పాటు క్షేత్రానికి విచ్చేసే భక్తుల మోలిక సదుపాయాల కల్పన, ఆధ్యాత్మికత పెంపొందించే విధంగా పూర్తి స్థాయి అధికారులను దేవాదాయధర్మాదాయ శాఖకమిషనర్ నియమించి భక్తుల విశ్వాసాన్ని చూరగొడతారని విశ్వసిద్దాం.

### దుర్గమ్మ నామస్మరణతో మారుమ్రోగిన ఏడుపాయల...


భక్తులకు దర్శనమిస్తున్న వనదుర్గమాత

**పాపన్నపేట,డిసెంబరు 28, ప్రభాతవార్త :** అమ్మల గన్నా అమ్మ మాయమ్మ దుర్గమ్మ అంటు భక్తుల నామస్మరణలతో ఏడుపాయల వనదుర్గ భవాని మాతక్షేత్రంలో దద్దరిల్లింది. క్రిస్మస్ సెలవులు, ఆదివారంప్రభుత్వ సెలవు దినాలు రావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకునేందుకు విచ్చేయడంతో ఏడుపాయల క్షేత్రం భక్తుల తో సందడిగా మారింది. వేకువ జాముననే వేద పండితులు వేద మంత్రాల మధ్య అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలు వివిధ రంగుల పువ్వులతో అమ్మవారు ధగధగలాడుతూ ఆధ్యాత్మికత ఉట్టిపడేలా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు మంజీరానది మడుగులు, చెక్ డ్యాం, పాయలల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్ లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిగా మరి కొందరు అమ్మవారికిఓడిబియ్యం,తలనీలాలు, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారుల ఏర్పాట్ల పై పలు విమర్శలు వెల్లువెత్తాయి. వేద పండితులు శంకర్ శర్మ, పార్థివ శర్మ, నాగరాజు శర్మ, మురళి శర్మ, రాజశేఖర్ శర్మ,లుపూజలుచేపట్టగా. ఏడుపాయలలో ఎలాంటిఇబ్బందులు ఎదురవ్వకుండ పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బందితో గట్టి పోలీసు బందోబస్తు చేపట్టారు..


దర్శనం కోసం క్యూలైన్‌లలో భక్తులు

### ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసు నమోదు

**ములుగు, డిసెంబరు 28 (ప్రభాతవార్త):** ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి అడ్డదిడ్డంగా వాహనాలు పెట్టిన వారిపై, రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపిన వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ములుగు ఎస్ఐ రఘుపతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు మండలంలోని వంటిమామిడి కూరగాయల మార్కెట్ వద్ద రాజీవ్ రహదారిపై కూరగాయల వ్యాపారులు, రైతులు తమ వాహనాలను అడ్డదిడ్డంగా పెట్టడంతో పాటు రాంగ్ రూట్‌లో వాహనాలను తీసుకువస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో వ్యాపారులకు, రైతులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం జరిగిందని, నిబంధనలను ఉల్లంఘించి వాహనాలను నడుపుతున్నారని అన్నారు. రాజీవ్ రహదారిపై అడ్డదిడ్డంగా పెట్టిన వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించడంతో పాటు వాహనదారులపై కేసునమోదుచేసినట్లు తెలిపారు.

### చైనా మాంజా అమ్మితే చర్యలు తప్పవు

**ములుగు, డిసెంబరు 28 (ప్రభాతవార్త):** ప్రమాదకరమైన చైనా మాంజాను ఎవరైనా అమ్మితే చర్యలు తప్పవని గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. ములుగు ఎస్ఐ రఘుపతి, పోలీస్ సిబ్బందితో కలిసి మండలంలోని వంటిమామిడిలో గల పలు దుకాణాలలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ వంటి మామిడిలోని పలు దుకాణాలలో చైనా మాంజా అమ్ముతున్నారనే అనుమానంతో తనిఖీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను ఎవరైనా విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



### మైనర్ అమ్మాయిల జోలికొస్తే చర్యలు తప్పవు

**కల్హేర్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మైనర్ అమ్మాయిల జోలికి వస్తే కఠిన చర్యలు తపప్పవని కంగ్టి సిఐ హెచ్చరించారు. మైనర్ అమ్మాయిలకు మాయ మాటలు చెప్పి వెంట పడటం, తమ వెంట తిప్పుకోవడం చేస్తే పోస్కో చట్టం కింద జీవితాతం జైలులో ఊసలు లెక్కబెట్టాల్సి వస్తుందని కంగ్గి, సిర్గాపూర్, కల్హేర్ మండలాల ప్రజలకు హెచ్చరించారు. యువకులు మైనర్ అమ్మాయిల జోలికి పోయి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.



బ్యాగులు,బుక్కులు అందిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

## అమ్మానాన్న ఫౌండేషన్ ద్వారా అనాధలకు చేయూత

**కొడంగల్,డిసెంబరు 28, ప్రభాతవార్త:** అమ్మానాన్న ఫౌండేషన్ అద్వర్యంలో అనాధలకు చేయూతను అందించారు.వివరాల్లోకి వెళితే..మండల పరిధిలోని అంగడిరైచూర్ గ్రామంలో టేకుల్‌కోడ్‌కు చెందిన ఇద్దరు అనాధ పిల్లలకు బ్యాగులు,బుక్కులు పంపిణీ చేశారు.ఒకటో తరగతి చదువుతున్న అభిలాష్,ఆరో తరగతి చదువుతున్న అనిల్‌కు ఆదివారం అమ్మానాన్న ఫౌండేషన్ ద్వారా బ్యాగులు,బుక్కులు అందించారు.ఈ సందర్బంగా ఫౌండేషన్ ప్రతినిధులు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ అనాధలకు చేయూత అందించేందుకు ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ చంద్రు,భాను,సర్పంచి కుమ్మరి సౌభాగ్యలక్ష్మీ నాగప్ప,అనిల్,అంజి,శ్రీనివాస్‌రెడ్డి,అనిల్‌కుమార్,బుగ్గప్ప,ఉపసర్పంచ్ గ్రామస్తులు పాల్గొన్నారు.




కుల్కచర్ల ప్రధాన చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు

## ఉపాధి హామీ ఉసురు తీయొద్దు

**కుల్కచర్లతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**

**కుల్కచర్ల, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నుంచి గాంధీ పేరును తొలగించిన రేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్‌కమిటి చైర్మన్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి గాంధీ పోటోతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ ఏరుతో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సరికాదని,కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే కేంద్ర ప్రభుత్వంపై పోరాటం తప్పదని స్పష్టం చేశారు.సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, పాంబండ ఆలయ చైర్మన్ కొట్ల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, ఆయ గ్రామాల సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## నిధులు మంజూరు చేయిస్తా...

### గ్రామాలను అభివృద్ధి చేయండి

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తాను గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయండి అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తూంపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ కార్యలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంబించారు. అలాగె ఎల్కగూడ గ్రామంలో మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగ ఎన్నికైన సర్పంచులు గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు అనేక నిధులు మంజూరు చేయనుందని అన్నారు. ప్రభుత్వం ద్వార మంజూరు అయిన నిధులతో ముఖ్యంగ సీసీ రోడ్లు, అంతర్గత మురుగుకాలువల నిర్మాణాలతో పాటు గ్రామా సుందరీకరణకు ఉపయోగించుకోవాలని సూచించారు. పార్టీలకు అతీతంగ ప్రజలందరికి ప్రభుత్వ పథకాలు అందే విదంగ చూడాలని ఆయన పెర్కొన్నారు. అనంతరం నూతనంగ ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులకు శాలువాలతో సన్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, సర్పంచ్‌లు చంద్రశేఖర్, జంగయ్య, చందునాయక్, రాంచంద్రయ్య, నర్సింహులు, బందయ్య,నీలయ్య, నాయకులు పురుశోత్తంరెడ్డి, అంజయ్య, మల్లేష్, బాల్‌రాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల ఖర్చుల వివరాలివ్వండి

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో పోటి చేసిన అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చులను అధికారులకు అప్పజెప్పాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలలో పోటి చేసి గెలిచిన, ఓడిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు చేసిన ఖర్చుల వివరాలను బ్యాంకు స్టేట్‌మెంట్‌తో కూడిన పత్రాలను సోమవారం ఎన్నికల ఖర్చుల పర్యవేక్షకుడు చంద్రకుమార్‌కు అప్పజెప్పాలని ఆయన పెర్కొన్నారు. ఎన్నికల ఖర్చుల వివరాలను మండల కేంద్రంలోని రైతువేదికలో సమర్పించాలని ఆయన తెలిపారు. ఖర్చుల వివరాలు తెలిపని వారు తమ పదవిని కోల్పోతారని, ఓడిన వారు మళ్లి పోటీ చేయడానికి అనర్హులుగా భావించబడతారని ఆయన తెలిపారు. అందువల్లన ప్రతి ఒక్కరు తన ఎన్నికల ఖర్చు వివరాలను తెలపాలని ఆయన సూచించారు.



## సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులుగా చెన్‌గోముల్ సర్పంచ్ బురిగేరి శ్రీనివాస్‌రెడ్డి

**ప్రకటించిన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి**

**పూడూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త:** పూడూరు మండలం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులుగా చెన్‌గోముల్ సర్పంచ్ బురిగేరి శ్రీనివాస్‌రెడ్డి,ఉపాధ్యక్షులుగా పూడూరు సర్పంచ్ కిజార్‌పాషా,మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులుగా ఉదాన్‌రావు భాస్కర్‌లు ఏకగ్రీవంగా ఎంపికైనట్లు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి ప్రకటించారు.ఆదివారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ అజీంపటేల్ ఫాంహౌస్‌లో కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులను శాలువా,పూలమాలలతో సన్మానించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజాసమస్యల పరిష్కారంలో సర్పంచులు ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మాకమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సురేందర్,జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి,సర్పంచులు వీరేశం,రాజు,జైపాల్‌రెడ్డి,నాయకులు అజీంపటేల్,పెంటయ్య,శ్రీనివాస్,అబ్రహం,కొప్పుల వెంకట్‌రెడ్డి, సుభాష్, అమర్నాథ్,మేఘరాజ్,బస్వ శేఖర్‌గౌడ్,శ్రీశైలంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ సర్కిల్ డిసిగా వాణి బాధ్యతల స్వీకరణ

**ఘట్‌కేసర్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** జిహెచ్ఎంసీ ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా ఎ.వాణి శనివారం బాధ్యతలు చేపట్టారు. జిహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన అనంతరం ఉప్పల్ జోనల్ పరిధిలో ఘట్‌కేసర్ సర్కిల్‌ను ప్రకటించి డీసీగా వాణిని నియమించారు. ఈమేరకు తుక్కుగూడ మున్సిపల్ నుంచి ఎ.వాణి ఘట్‌కేసర్ డీసీగా బదిలీపై వచ్చి సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. మున్సిపల్ పూర్వ కమిషనర్ పంజాల రాజేశ్‌గౌడ్ నూతన డీసీకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలో ఘట్‌కేసర్, ఎదులాబాద్, పోచారం, నాగారం డివిజన్లను ఏర్పాటు చేశారు. ఈసందర్భగా నాగారం, పోచారం, ఘట్‌కేసర్ మున్సిపల్ మేనేజర్లు, రెవెన్యూ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వచ్చి డీసీలు కలువగా ఆమె వారితో సమావేశమై పరిపాలనా, నిర్వహణపై చర్చించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా ఆరు నెలల పాటు పనిచేసిన పంజాల రాజేశ్‌గౌడ్ జిహెచ్ఎంసీకి బదిలీ అయ్యారు.



ఘట్‌కేసర్ డిప్యూటి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న వాణి

## నేడు ఆర్‌విఎం హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం

**..శీతాకాలం సందర్భంగ పేద, మధ్య తరగతి ప్రజలకు దోహదం**

**..అన్ని రకాల పరీక్షలు ఈ శిబిరంలో ఉచితం**

**శామీర్‌పేట, డిసెంబరు 28, ప్రభాతవార్త :** శామీర్‌పేట మండలం తుర్కపల్లి శివారు గ్రామం వంటిమామిడి గ్రామ సమీప రాజీవ్‌రహదారికి చేరువలో ఉన్న ఆర్‌విఎం హాస్పిటల్‌లో సోమ వారం ఉదయం ఉచిత మెగా వైద్య శిభిరం జరుగుతుందని ప్రజ లు సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌విఎం హాస్పిటల్ నిర్వా హకులు కోరారు. సోమవారం ఉదయం 8.30గంటల నుంచి 9.30గంటలలోపు మీఆధార్‌కార్డుతో మీ పేర్లు నమోదు చేసుకో వాలని సూచించారు. ఉచితంగ పలు పరీక్షలు చేయనున్నట్లు తెలి పారు. ములుగు మండలం వంటిమామిడి రాజీవ్‌రహదారికి పక్కన లక్ష్మక్కపల్లి గ్రామ పరిధిలో ఉన్న ఆర్‌విఎం హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాదారణంగా మేడ్చల్ జిల్లా, సిద్దిపేట్ జిల్లాల ప్రజలు ఎక్కువగా ఈ ఆర్‌విఎం హాస్పిటల్‌కు ప్రజలు వెళ్లటం జరుగుతుంది. అయితే పరిసర మండలాల ప్రజలు ఆర్‌విఎం హాస్పిటల్‌కు వెళటం జరుగుతుంది. ఈ ఉచిత వైద్య శిభిరంలో ఎంఆర్ఐ 3టెస్లా, సిటి స్కాన్, సిటి-అంజియోతో పాటు ఇతర అన్ని రకాల సాదారణ పరీక్షలు, రక్త, మలమూత్ర, తెమడ, ఆల్ట్రా సౌండ్ స్కానింగ్, అన్ని రకాల ఎక్స్‌రేలు, ఎండోస్కోప్, కొలనోస్కోప్, ఇఆర్‌సిపి, ఆడియో మెట్రీ, ఇఇజి, గుండెకు ఇసిజి, 2డిఈకో మెమోగ్రఫీ, ఎఫ్ఎన్ఎసి, ముక్కు పరీక్షలు, (భయప్సి), గర్బిణీలకు సాధారణ ప్రసవాలు, సీజేరియన్ ఆపరేషన్లు ఉచితంగా చేయబడుతుందని, వైద్యులు పరీక్షించనున్నట్లు తెలిపారు. పేషంట్లకు బోజనవసతి కూడ ఏర్పాటు చేసినట్లు ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం

### ప్రిన్సిపాల్ శ్రీనివాస్

**ఘట్‌కేసర్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** చదువుతో పాటు క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని విబిఐటి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎస్ శ్రీనివాస్ అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ అవుషాపూర్ విజ్ఞాన భారతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బౌట్-25 వాలీబాల్ టోర్నమెంట్‌లో ద్వితీయ స్థానం పొందారు. వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఇటీవల జరిగిన బౌట్-25 వాలీబాల్ టోర్నమెంట్‌లో పతకం సాధించిన వాలీబాల్ పురుషుల జట్టును ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎస్ శ్రీనివాస్ అభినందించారు. టోర్నమెంట్‌లో మొత్తం 32 జట్లు పాల్గొనగా చివరగా విద్యాజ్యోతి జట్టుతో విబిఐటి జట్టు పోరాడి ద్వితీయ స్థానం సాధించిందని కళాశా పిజికల్ డైరక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి తెలియజేశారు.



వాలీబాల్ జట్టు క్రీడాకారులను అభినందిస్తున్న ప్రినిపాల్ శ్రీనివాస్, పిడి శ్రీనివాస్‌రెడ్డి

## సిక్కుల ప్రాణత్యాగం స్ఫూర్తిదాయకం

### బిజెపి కార్యదర్శి విప్పర్ల హనుమాన్

**ఘట్‌కేసర్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మాతృభూమి కోసం ప్రాణత్యాగం చేసిన సిక్కులు స్ఫూర్తి దాయకులుగా నిలిచారని బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా కార్యదర్శి విప్పర్ల హనుమాన్ అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ కొండాపూర్ రోడ్డులోని ఇడబ్ల్యు ఎస్‌కాలనీ చౌరస్తాలో సిక్కుల హక్కుల కోసం పోరాడి అమరులైన బాబాఅజిత్‌సింగ్‌జీ, బాబాజూహార్‌సింగ్‌జీ, బాబాజోరవార్‌సింగ్‌జీ, బాబాఫాతెన్‌సింగ్‌జీలకు నివాళులు అర్పించారు. సిక్కుల సంఘం ఆధ్వర్యంలో చమ్‌కౌర్ యుద్ధ అమరవీరుల చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఘట్‌కేసర్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక సిక్కులు శ్రద్ధాంజలి ఘటించారు. మతమార్పిడి కోసం మొఘల్ గవర్నర్ నలుగురు సిక్కులను వేధించగా మొఘల్ సైన్యంతో పోరాడి వీర మరణం పొందారని కొనియాడారు. ఈసందర్బంగా అరటి పండ్లు, బాదం పాలు, నీటి బాటిళ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, మాజీ ఎంపిటిసి నందం గణేశ్‌బాబు, బిజెపి మేడ్చల్ జిల్లా కార్యదర్శి విప్పర్ల హనుమాన్, మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, సల్లూరి నర్సింగ్‌రావు, నాయకులు ముల్లి జంగయ్యయాదవ్, పద్మారెడ్డి, కేశవ పట్నం అంజనేయులు, నాగభూషణం, సురేంద్ర, శ్రీరాములు, కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, బచ్చు నాగేశ్, వీరేశ్, శివరాత్రి సురేశ్, దంతూరి గోపాల్‌గౌడ్, రాందాస్, ముత్యాలు, ఉదయ్, జంఖీసింగ్, ధారాసింగ్, ఇంద్రజిత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న నాయకులు, సిక్కులు



## విద్యార్థుల సేవలో.. రమావత్ మారు రాజునాయక్..!

**నందిగామ ,డిసెంబరు 28, ప్రభాత వార్త:** నందిగామ మండలం మేకగూడ సర్పంచ్ రమావత్ మారు రాజునాయక్ మేకగూడ, సంఘీ గూడ పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్ట్, షూ, బూట్లు, స్కూల్ యూనిఫామ్, శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతులుగా ఎదగాలన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత చదువులు చదివి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపేలా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల శ్రీశైలం యాదవ్, సంఘీగూడ నర్సింలు, మాజీ వార్డు సభ్యులు ఎడ్ల వెంకటేష్ యాదవ్, అప్సర్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

### మున్నూరు కాపు సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**షాద్‌నగర్, డిసెంబరు 28, ప్రభాత వార్త:** షాద్‌నగర్ మున్నూరు కాపు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే శంకర్ ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మేడగా పెంటయ్య, గౌరవాధ్యక్షులు సాయికృష్ణ మాట్లాడుతూ మున్నూరు కాపు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసి వేదికను అలంకరించిన కుల పెద్దలకు,కుల బంధువులకు అందరికీ ప్రత్యేక నమస్కారాలు తెలిపారు. మున్నూరు కాపు సంఘం నుంచి నూతనంగా ఎన్నికైన సర్పం చులు, ఉప సర్పంచ్లు,వార్డ్ మెంబర్లకు,శుభాకాంక్షలు తెలి పారు. కుల సంఘంలోని సభ్యులకు ఎలాంటి సమస్యలు ఎదురైన ప్రతి ఒక్కరు స్పందించి ఆ సమస్యను తీర్చడానికి ముం దుకు రావాలని అన్నారు. సన్ఘం అభివృద్ధికి ప్రతి గ్రామంలో మున్నూరు కాపు సంఘా కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి నెల మీటింగ్ నిర్వహించి సంఘ సమస్యలు ఏమైనా ఉంటే సంఘ సభ్యులు చర్చించుకుని పరిష్కరించుకోవాలని అన్నారు. సమస్యతీరని ఎడల తాలూకా అధికారులను సంప్రదించి సలహాలు సూచనలు తీసుకోవాలని అన్నారు. మున్నూరు కాపు షాద్ నగర్ తాలూకా సంఘం నిర్వ హించే మీటింగ్లకు తప్పనిసరిగా గ్రామాల నుండి ప్రతి ఒక్కరు హాజరై సంఘ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. హాలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ క్యాలెండర్ అనేది కుల సంఘాల అభ్యున్నతికి కుల బంధువుల పరిచయ వేదికకు ప్రత్యేకంగా నిలుస్తుందని మానవుని నిత్య జీవితంలో భాగమైన క్యాలెండర్ ద్వారా కులాల అభివృద్ధికి నాంది పలుకుతుందన్నారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులు డిప్యూటీ సర్పంచులు వార్డ్ మెంబర్లకు పార్టీల సపోర్ట్ తో పాటు సంఘం సపోర్టు 100 ఉంటుందని అన్నారు. మున్నూరు కాపు సభ్యులు అంచలాంచలుగా ఎదిగి ఉన్నత పదవులు పొందాలని అన్నారు. సంఘం సభ్యుల్లో ఎవరైనా బీదవారు ఉన్నట్లయితే వారికి ఆర్థిక సాయం అందించడానికి గ్రామ సంఘంలతో పాటు తాలూకా సంఘం ముందుంటుందని అన్నారు.

## సాయిగీతాశ్రమంలో సర్వదోష నివారణ మహా యజ్ఞం

**మేడ్చల్, డిసెంబరు 28, ప్రభాతవార్త :** ప్రకృతి సిద్ధంగా జీవించి భావి తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించేందకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆశ్రమ వ్యవస్థాపకులు సద్గురు సాయికుమార్ బాబా అన్నారు. మేడ్చల్ సర్కిల్ పధిలోని కండ్లకోయ గ్రామ శివారులో గల సాయిగీతాశ్రమంలో ఆదివారం సర్వదోష నివారణ మహాయజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆశ్రమ సాయికుమార్ బాబా మాట్లాడుతూ మనిషి స్వార్థంలో మునిగిపోయి ప్రకృతిని విచ్చల విడిగా వాడుకుని ననష్టపరుస్తున్నాడని, దీంతో జీవన అసమానతలు ఏర్పడు తున్నాయని తెలిపారు. నేడు డబ్బులు ఎన్ని ఉన్నా మనిషికి సుఖశాంతులు కరువై కొట్టుమిట్టాడుతున్నాడని జీవితంలో స్వార్థం వీడి వృక్షాల మాదిరిగా పరోపకారిగా జీవించినప్పుడే ఆత్మ సంతృప్తి కలుగు తుందని తెలిపారు. చెట్లు, ప్రకృతి మనకు నిత్యం ఉపయోగపడు తున్నాయని, వాటిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నేడు విచక్షణరహితంగా చెట్లను నరుకడంతో ప్రకృతిలో అసమానలు చెట్లతో ఆక్సిజన్ దొరకమే కాకుండమనిషి ఆరోగ్యాన్ని కాపాడే ఔషదీయ చెట్లు ఎన్నో ఉన్నాయని ఏర్పడి మానవ మనుగడకే ముప్పు ఏర్పడుతుందని తెలిపారు.నిర్మలమైన మనస్సుతో ప్రకృతితో మమేకమై, పరోపకారిగా నిలిచినప్పుడే ప్రశాంతత కలుగుందని చెప్పారు. తెలిసి తెలియక చేసిన తప్పులను, పాప కర్మలను దానధర్మాలతో దూరం చేసుకోవాలని తెలిపారు. లోక కళ్యాణం కోసం చేసే పనుల ప్రసిద్ధి చెందు తాయని, సమాజంలో తనతో పాటు జీవించే ఇతరుల కోసం, పశు పక్షాదుల మనుగడ కోసం కొంత సమయాన్ని కేటాయిం చాలని తెలిపారు. ప్రతి రోజు యోగసాధన చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెప్పారు. శుభకార్యాలకు ఉపయోగించే కొబ్బరి కాయను భగవంతునికి సమర్పిస్తే తమలోని దోషాలు తొలిగి పోతాయని, మనస్సును నిర్మళంగా మార్చుకుంటే తమలోని అంతర్గత సమస్యలు దూరమౌతాయన్నారు. చెసిన తప్పులను తెలుసుకుని తిరిగి అలాంటి తప్పులు చేయకుండా జీవితాన్ని సరిదిద్దుకోవడమే నిజమైన మార్పు అని అన్నారు. చెట్లను, ఆవులను పూజిస్తే అది భగవంతునికి చేసినట్లవుతుందన్నారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన వేలాది మంది భక్తులతో ఇష్టదైవాన్ని ప్రార్థింప జేయించి ఏకకాలంలో కొబ్బరి కాయలు కొట్టించారు.



ప్రసంగిస్తున్న సాయికుమార్ బాబా



పాల్గొన్న భక్తులు



మన్‌కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నేతలు

## 129వ మన్‌కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నేతలు

**కుల్కచర్ల, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోదీ 129వ మన్‌కి బాత్ కార్యక్రమాన్ని దేశ పౌరులందరూ చూడాలని ఈ కార్యక్రమాని నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ తో పాటు సర్పంచ్ వార్యాల ఆంజిలయ్య మరియు వార్డు సభ్యులు కార్యాలయంలో టీవీ ఏర్పాటు చేసి ప్రధాని మోదీ చేప్పిన సందేశాలను విన్నారు.ఈ సందర్బంగా మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ మాట్లాడుతూ..మన్‌కి బాత్ వల్ల దేశంలోని జరుగుతన్న మారుమూలా గ్రామాలో జరుగుతున్న విశేషాలు, మానవ అభివృద్ధి ఆలోచన బయటకు తెలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ్ కుమార్, దిశ కమిటీ మెంబర్ జానకి రాం చౌహన్,కార్యవర్గ సభ్యులు మహిపాల్ వార్డు సభ్యులు ఉదయ్ రాజు, సినియర్ నాయకులు కర్ణయ్య, రాజు, మహిపాల్, సాయి, రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రజక సంఘం నాయకులు

## రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ఘట్‌కేసర్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం రజక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ముద్రించగా పట్టణంలోని రజర భవనంలో విడుదల చేశారు. ఈసందర్భంగా క్యాలెండర్‌ను సంఘం సభ్యులందరికి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పొట్లచెరువు శ్రీరాములు, ఉపాధ్యక్షులు గొల్లపల్లి అంజనేయులు, ప్రధాన కార్యదర్శి పొట్లచెరువు శరత్, కోశాధికారి పొట్లచెరువు సంపత్, కుందం గంగారపు రమణ, బోయపల్లి కృష్ణ, పాండురాజు, శివ, ప్రకాష్, సోమరాజుబాబు, సత్తయ్య, శ్రావణ్, బాల్‌రాజ్, సురేశ్, అక్షయ్, సాయి, భాను, సాయి, వంశీ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరువర్గాల మధ్య గొడవ ఒకరికి గాయాలు..!

**ధారూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త:** గొడవ పడిన విషయంలో ఒకరికి గాయాలైన సంఘటన ధారూర్ మండలంలోని చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కొండాపూర్ కలాన్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో రెండు ప్రధాన పార్టీల మధ్య గొడవ జరిగింది. పాత గొడవల ు ఉండడంతో శనివారం రాత్రి గ్రామంలోని ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. ఆంజనేయులు(కాంగ్రెస్) అనే వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆసుపత్రి కి తరలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## అయ్యప్పను ఆరాధిస్తే .. జన్మపునీతం

**శత్రువుల్లోనూ స్వామిని దర్శించే గొప్ప గుణం**

**మహ పడిపూజల్లో మాజీఎమ్మెల్యే చౌవులపల్లి ప్రతాప్ రెడ్డి స్పష్టం**

**నందిగామ ,డిసెంబరు 28, ప్రభాత వార్త:** నందిగామ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో శనివారం సాయంత్రం గురు స్వామి శ్రీ శ్రీ గిరీష్ నాయర్ ఆధ్వర్యంలో మహా పడిపూజ అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ వేడుకలకు.షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీక్షలో ఉండి అయ్యప్ప స్వామిని తలుచుకోవడం శత్రువుల్లోనూ స్వామిని దర్శించే గొప్ప గుణం ఉందని అన్నారు. ఆధ్యాత్మిక చింతన ద్వార మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జిల్లెల్ల బాల్ రెడ్డి, సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, బి సుదర్శన్ గౌడ్,ఎదిరె శ్రీకాంత్ గౌడ్, మేక్కొండ కుమార్ గౌడ్, తుమ్మల నరసింహులు, తదితరులున్నారు.



మహా పడిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,

## సర్పంచులకు నిధులు కేటాయించడం పట్ల హర్షం

**ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపిన ఉత్తమ రైతు అవార్డు గ్రహీత జిల్లెల్ల బాల్ రెడ్డి**

**నందిగామ ,డిసెంబరు 28, ప్రభాత వార్త:** గ్రామ పంచాయతీల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించడం హర్షనీయమని నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ సార వెంకటేష్ గౌడ్ అన్నారు. పెద్ద గ్రామాలకు రూ.10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ.5 లక్షలు ప్రకటించడం అభినందనీయమన్నారు. కష్టకాలంలో ఈ నిధులతో మౌలిక సదుపాయాల అభివృద్ధి, త్రాగునీరు, వీధి దీపాలు, రహదారులు, పారిశుద్ధం వంటి అవసరాలకు ఆసరాగా నిధులు ప్రకటించడం చాలా గ్రేట్ అని నందిగామ కాంగ్రెస్ సీనియర్ నేత, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత జిల్లెల్ల బాల్ రెడ్డి పేర్కొన్నారు.

## గెలిచిన ప్రజాప్రతినిధులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

**నందిగామ ,డిసెంబరు 28, ప్రభాత వార్త:** నందిగామ మండల కేంద్రంలో ఉప సర్పంచులుగా, వార్డు సభ్యులుగా గెలుపొందిన ప్రజా ప్రతినిధులను నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ ఆదివారం గెలిచిన ప్రజా ప్రతినాలను సన్మానించారు. సన్మా నించారు. ఇందులో భాగంగా నంది గామ ఉపసర్పంచ్ సార వెంకటేష్ గౌడ్, 1 వ వార్డు సభ్యుడు అగ్గి ప్రసాద్ గౌడ్, అంతిరెడ్డిగూడ వార్డు సభ్యులు దేపల్లి దీపిక శ్రీశైలం గౌడ్, వీర్లపల్లి డిప్యూటీ సర్పంచ్ దుబ్బ నాగయ్య, వార్డు మెంబెర్ చిన్నద రాజు లను సన్మానించారు. ప్రజా సేవలో రాణించి, ఉన్నత స్థానాలలో ఎదిగి ప్రజల మన్ననలను పొందాలని ఆశీర్వదించారు.



## అభివృద్ధిలో అండగా ఉంటాం

**షాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త :** నూతనంగా గెలిచిన సర్పంచులకు అభివృద్ధిలో అండగా ఉంటాం, నిరంతరం ప్రజల్లోనే ఉండి ఆదర్శవంతంగా పనిచేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్రెడ్డి అన్నారు. ఆదివారం షాబాద్లో ఈనర్ పెట్రోల్ బంక్ వద్ద బంక్ ఓనర్ తాజోద్దీన్, ఆయన కుమారుడు సిరాజోద్దీన్ నూతనంగా గెలిచిన సర్పంచులు. ఉపసర్పంచులు, వార్డుసభ్యులను సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మదుసూదన్రెడ్డి మాట్లాడుతూ... నూతనంగా గ్రామాల్లో గెలిచిన సర్పంచులకు ప్రభుత్వ వరం గా, అధికార పార్టీ పరంగా అభివృద్ధిలో అండగా నిలబడతామన్నారు. మీ గ్రామాలను అభివృది. చేసుకునేందుకు నిరంతరం శ్రమించాలని, నిత్యం ప్రజల్లో ఉండి వారి సమస్యలు పరిష్కరిం చాలన్నారు. ఆదర్శవంతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకొని మంచి పేరు తెచ్చుకోవాలని వారికి సూచించారు.

## నాడు బ్రిటిష్ దొరలను.. నేడు గడీల దొరలను గడగడలాడించాం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్**

**షాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త :** నాడు బ్రిటిష్ సామ్రాజాన్ని గడగడలాడించి నేడు గడీల పాలన సామ్రాజ్యాన్ని కూలదోసి సామన్య ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన అద్భుతమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగుటి మధుసూదన్రెడ్డి అన్నారు. కాం గ్రెస్ పార్టీ 141వ అవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం షాబాద్ మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1885 లో బొంబాయిలో 12 మందితో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశం లోని 140 కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అన్ని గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ 141 ఏళ్లుగా ఈ దేశంలో ఒక పటిష్టమైన పార్టీగా నెలదొక్కుకుందంటే అ జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటిష్ సామ్రాజాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అన్ని గురు చేశారు. కాంగ్రెస్ పార్టీ 141 ఏళ్లుగా ఈ దేశంలో ఒక పటిష్టమైన పార్టీగా నెలదొక్కుకుందంటే ఆ పార్టీ మూల సిద్ధాంతాలు, పార్టీలోని నాయకులు కారణమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షను తీర్చినా అధి కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయ్యిందని అన్నారు.



## రజక యూత్ నూతన అధ్యక్షునిగా రవి

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 28, ప్రభాతవార్త**

హుస్నాబాద్‌పట్టణ మడేలేశ్వర రజక యూత్ కార్యవర్గ సమావేశం ఆదివారం రోజున పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా పున్న రవి, ఉపాధ్యక్షునిగా బసవరాజు రాజు, ప్రధాన కార్యదర్శిగా పున్న రమేష్, కోశాధికారిగా డిష్ రమేష్, సహాయ కార్యదర్శిగా పున్న చందు, ప్రచార కార్యదర్శిగా ఉప్పరపల్లి రాజేష్, కార్యవర్గ సభ్యులుగా దొడ్డెల శ్రీనివాస్, సంగం అంజి, వర్కోలు అజయ్, జాలిగంరాజు, గూడెపు సురేష్, గంపల రమేష్‌లను ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులంతా కలిసి నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులు అందిస్న్ను మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 28, ప్రభాతవార్త**హుస్నాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో ఆదివారం పట్టణ మహిళా విభాగం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకట్, మాజీ వైస్ చైర్మన్ అయిలేని అనిత హాజరై విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ పోటీల్లో మొదటి, ద్వితీయ, తృతీయ, 4 వ బహుమతులతో పాటు 4 కన్సోలేషన్ బహుమతులు అందచేశారు. ఈ బహుమతులు పెద్ది సుకన్య శ్రీనివాస్, బాలాజీ స్టీల్ హౌస్ హన్మకొండ వారి సహకారంతో నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఆకుల రజిత మాట్లాడుతూ మన సాంస్కృతి సంప్రదాయాలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. మహిళలు వేసిన రంగు రంగుల ముగ్గులు మన సంప్రదాయాల్ని తెలియచేయడంతో పాటు ప్రతి ఒక్కరినీ అలరించాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి రాజు, కోశాధికారి బబ్బుల రవీందర్, మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు జిల్లా వనజ, అధ్యక్షురాలు గౌరిశెట్టి సునీత, ప్రధాన కార్యదర్శి యాంసాని భాగ్యలక్ష్మి ్మ, కోశాధికారి గోగుల రాధిక, యువజన విభాగం అధ్యక్షులు కంభంపాటి సందీప్, కోశాధికారి గౌరిశెట్టి రవితేజ, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

### మాజీ సర్పంచుల పెండింగ్ బకాయిలు చెల్లించాలి

**హుస్నాబాద్ టౌన్, డిసెంబరు 28, ప్రభాతవార్త**

మాజీ సర్పంచ్‌లకు సంబందించిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజున పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ సర్పంచులు గడిచిన ఐదేళ్ల అధికారంలో ఉన్నారని, తమ పదవి కాలంలో ప్రజలకు ఇబ్బందులు కావద్దని సిసి రోడ్లు, పారిశుద్ధ్య పనులు, పైప్ లైన్ లీకేజీ పనులు, త్రాగు నీటి వ్యవసాయ పంపుసెట్ల పనులు, తమ సొంత డబ్బులతో పాటు అప్పులు చేసి పనిచేశారని వారి కాలంలోనే కరోనా వల్ల 2 ఏండ్లు బిల్లులు రాలేవని, రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీలకు 530 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నట్టు తెలుస్తుందని, ఇప్పుడు సర్పంచ్ ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గం రావడం, కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు, రేపో, మాపో విడుదల చేసే పరిస్థితులు ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం కూడా పాత బకాయిలను విడుదల చేసి ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొంత మంది మాజీ సర్పంచ్‌లు వారి భూముల తకట్టు పెట్టి, భార్య పిల్లల నగలు కుదవ పెట్టి పనులు చేసిన పరిస్థితులు ఉన్నాయని గుర్తు చేశారు. బిఎస్పీ పార్టీ నాయకులు వేల్పుల రాజు, విక్రమ్, పర్షయ్య ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

**అక్కన్నపేట, డిసెంబరు 28, ప్రభాతవార్త**

మండలంలోని గౌరవెల్లి గ్రామంలో ఇటీవల భైరగోని మంజుల అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ పాండ్రాల దాము రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్యకు తెలియజేశారు. వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మృతురాలి కుటుంబానికి తక్షణ సాయంగా 50 కిలోల బియ్యం, కిరాణా సామాగ్రి అందించాలని సూచించారు. మంత్రి ఆదేశాల మేరకు సర్పంచ్ పాండ్రాల దాము మృతురాలి కుటుంబానికి అవసరమైన సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాండ్రాల దాము మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా అండగా ఉంటామని, పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కిష్టయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుంచం కనకయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికి నిరసనగా కాంగ్రెస్ ర్యాలీ



**అక్కన్నపేట, డిసెంబరు28, ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున అక్కన్నపేట మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగంపల్లి ఐలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త బిల్లుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యూపీఏ హయాంలో సోనియా గాంధీ, మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ దూరదృష్టితో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా కోట్లాది నిరుపేదలకు ఉపాధి, ఆహారం లభించిందన్నారు. ఇలాంటి కీలకమైన పథకాన్ని బలోపేతం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం, దాన్ని నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో అర్బన్ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం, ఇప్పుడు ఈ పథకానికి తూట్లు పొడిచేలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, సొసైటి డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### డిసిసి అధ్యక్షురాలు అంక్షారెడ్డి



డిసిసి అధ్యక్షురాలు అంక్షారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**కొండపాక, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టు కొమ్మలని పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తూంకుంటా అంక్షారెడ్డి అన్నారు. ఆదివారం కొండపాకలో బైరు ప్రణీత్‌రెడ్డి అధ్వర్యంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన సర్పంచులకు, ఉప సర్పంచులకు, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమంతోపాటు మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేల కృషి చేయాలని అమె పిలుపు నిచ్చారు. పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసి అంకుఠిత ధీక్షతో పని చేయాలని సూచించారు.

కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో పార్టీని మరింత బలోపేతం చేసి గజ్వేల్ నియోజకవర్గం మొత్తం జడ్పీటీసి స్తానాలను గెలుపొందెల కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో సూమరు 100 స్థానాల్లో సర్పంచులు గెలిచి కాంగ్రెస్ సత్తాను నిరూపించారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలను కైవసం చేసుకొవడంతో నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందని కాంగ్రెస్ అదిష్టానం గుర్తించిందన్నారు. మాజీ ఎమ్మెల్యే తూంకుంటా నర్సా రెడ్డి మాట్లాడుతూ కొన్ని గ్రామల్లో కాంగ్రెస్ తనపున పోటీ ఏసి ఒడిపోయిన కార్యకర్తలు ప్రజలకు సేవ చేసి మంచిపేరు తెచ్చుకొని మనోధైర్యంతో వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేలా కష్టపడాలని సూచించారు. వచ్చే జడ్పీటీసి ఎన్నికల్లో సత్తాచాటి జిల్లాలో అధిక జడ్పీటీసి స్తానాలు కైవసం చేసుకొవడంతోపాటు గజ్వేల్ నియోజకవర్గం నుండే జడ్పీ చైర్మన్ ఉంటదని తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. డిసిసి అధ్యక్షురాలిని ప్రణీత్‌రెడ్డి గజామాలతో సత్కరించారు. ఎఎంసి చైర్మన్ విరుపాక శ్రీణివాస్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, కనకరాములు, పార్టీ అధ్యక్షుడు లింగరావు, వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు పాల్గొన్నారు.



అల్లాదుర్గంలో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

### గాంధీ పేరును మార్చడాన్ని విరమించుకోవాలి

-అల్లాదుర్గంలో కాంగ్రెస్ నాయకుల నిరసన

**అల్లాదుర్గం, డిసెంబరు28, ప్రభాతవార్త:** గ్రామీణ ఉపాధి హామి పథకంలోని మహాత్మాగాంధీ పేరును మార్చడాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు శేషారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధిష్టానం పిలుపు మేరకు ఆదివారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసనవ్యక్తంచేశారు. గ్రామీణఉపాధిహామీపథకం పేరును యదావిధంగా ఉంచాలని, పేరునుమార్పుచేస్తేసహించేదిలేదనిహెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు డి సుభాష్‌రావు దేశ్‌పాండే, బలరాం, హరికృష్ణ, శశిదర్‌రెడ్డి, మాన్య నాయక్, మర్క రాములు, బాల్‌రాజ్, చాకలి నరరసింహులు, చెన్నప్ప, చంద్రశేఖర్, బాలకిషన్, కిరణ్, శ్రీశైలం, సిద్దూ, బేతయ్య శ్రీనివాస్, విఠల్, కేశా నాయక్, సాయిబాబా, జైపాల్‌ఆంజనేయులు, నాగరాజు, మదర్, కృష్ణ, హన్మే నాయక్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



గాంధీ చిత్ర పటాలు చేతబూని నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

**నాగల్‌గిద్ద, డిసెంబరు28, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రమైన నాగల్‌గిద్దలోఘనంగా జరుపు కున్నారు. కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపు కోవడంతోపాటు పార్టీ అధిష్టానం పిలుపు మేరకు గ్రామీణ ఉపాధి హామి పథకంలో మహాత్మా గాంధీ పేరును కేంద్ర ప్రభుత్వం మార్చేందుకు కుట్రలకు నిరసనగా మహాత్మాగాంధీ చిత్ర పటాలను చేతబూని నిరసన కార్యక్రమం నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంజీవ్‌పాటిల్, నారాయణ జాదవ్, పొందూలాల్, బసవరాజ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న గుర్తు తెలియని వాహనం

-ప్రమాదంలో ఒకరి మృతి-మరొకరకి గాయాలు

**కంది, డిసెంబరు 28, ప్రభాతవార్త:**

గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటలో యువకుడు మృతి చెందిన సంఘటన కంది గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... బిహెచ్‌ఈఎల్‌లో నివాసం ఉండే మహమ్మద్ అద్నాన్ (21) తన స్నేహితుడు మహమ్మద్ జహుర్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై (టిఎస్ 08 ఈఈ 4189)పై కందికి వస్తున్న క్రమంలో కంది గ్రామ శివారులో ఐఐటి హైద్రాబాద్ కళాశాల వద్ద గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొంది. ప్రమాదంలో మహమ్మద్ అద్నాన్ అక్కడికి అక్కడే మృతి చెందగా మహమ్మద్ జహుర్ గాయాలతో బయటపడ్డాడు. మృతుడితండ్రి రఫియోద్దిన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ఆరేపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**రాయపోల్ డిసెంబరు28 ప్రభాతవార్త**

గ్రామాభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సర్పంచ్ దివ్యక్రిష్ణ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మెడిసిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో సర్పంచ్ దివ్య నాయకత్వంలో ఆరెపల్లి గ్రామంలో నేడు (సోమవారం)ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు గ్రామపంచాయితీ కార్యాలయం సమీపంలో జరగనుంది. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు గ్రామ స్థాయిలోనే అందాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, కంటి పరీక్షలతో పాటు చెవి-ముక్కు-గొంతు, చర్మ, థైరాయిడ్, గర్భసంచి సంబంధిత సమస్యలు మోకాళ్లు-నడుము నొప్పులు ఊపిరితిత్తులు, గుండె, నరాలు, ముత్రపిండాల వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనథులు వంటి సమస్యలకు కూడా వైద్యులు పరిశీలన చేస్తారని తెలిపారు. అవసరమైన వారికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు సహా అన్నిరకాల శస్త్రచికిత్సలపై సలహాలు ఇవ్వడంతో పాటు మందులు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిధిలో వచ్చే వ్యాధులున్నవారిని హాస్పటల్‌కు తరలించి చికిత్స అందిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

**కొండపాక, డిసెంబర్ 28, ప్రభాతవార్త**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్ వదిన కొమ్ము కవిత గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదివారం కొండపాకలోని విజయ్ కుమార్ ఇంటికి వచ్చి మృతురాలు భర్త నర్సింలు, అయన కుటుంబ సభ్యులను పరామర్శి: ఓదర్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి అండగా ఉంటానని బరోసానిచ్చారు. కార్యక్రమంలోసర్పంచులఫోరం మాజీ ఉపాధ్యక్షుడు మైపాల్‌రెడ్డి, గజ్వేల్‌మాజీ ఎంపిపి నాయిని యాదగిరి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుఅనిల్‌రెడ్డి, వద్దకొండరవీందర్, మీసంమహేందర్, సందీప్‌యాదవ్, కొమ్ముభాను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**సిర్గాపూర్, డిసెంబరు28, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన సిర్గాపూర్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ జండాను నాయకులు శ్రీనివాస్‌రావు పాటిల్ ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ దేశాభివృద్ది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు కళ్యాణరావు పాటిల్, బిక్షపతి, శ్యామ్, విఠల్, రవీందర్ పాటిల్, నరసింహారెడ్డి, గర్దెగావు నగేష్, పొట్పల్లి తుక్కమ్మ, వినోద్, గోసైపల్లి నరేందర్, జార్జి, శివాజీ, కృష్ణ, జైరాజ్, భూమగొండ, తేజరావు, యేసు, మొహమ్మద్, ప్రకాష్, జుబేర్, హుఉన్నని, అజీమ్, అబ్దుల్ హుస్సేన్, గంగారాం పాల్గొన్నారు.

### క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి

రామచంద్రాపురం, డిసెంబరు 28, ప్రభాతవార్త: మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును బిఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి వెన్నవరం ఆదర్శరెడ్డి ఆదివారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. వి రవి కిరణ్‌రెడ్డి రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను హరీష్‌రావు ఆవిష్కరించారు. రవికిరణ్‌రెడ్డిని పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జిగా మాజీ మంత్రి నియామకపత్రాన్ని అందచేశారు. పార్టీ అభివృద్ధికి, ప్రజలతో అనుసంధానానికి సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని ఆదర్శరెడ్డి పేర్కొన్నారు.



## ముదిరాజ్ ఉత్సవ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**చిన్నకోడూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త :**

చిన్నకోడూరు గ్రామ ముదిరాజ్ ఉత్సవ కమిటీ సభ్యుల సమక్షంలో ముదిరాజ్ ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా జంగిటి శ్రీనివాస్, అధ్యక్షులుగా ఉప్పరబోయినా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కుందేళ్ళ శరత్‌బాబు, ప్రధాన కార్యదర్శులుగా అంబటి కనకయ్య, నిమ్మల శేఖర్, దయ్యాలా పవన్, కోశాధికారిగా గుడిపల్లి వికాస్, చెరుకు హరీష్, జంగిటి అరవింద్, ప్రధాన సలహాదారులుగా కొరబోయినా శ్రీనివాస్, కొరబోయినా వెంకటేష్, సుధాకర్, చెరుకు ఎల్లేష్, దయ్యాలా మల్లేశం, కొత్త బాలరాజు, గౌరబోయినా గణేష్, రెడ్డబోయినా నగేష్, పర్కపల్లి విగ్నేష్, రాగిరి శివప్రసాద్, నిమ్మల ప్రణయ్, రాగుల బాలకిషన్, కొరబోయినా శరత్‌బాబు, ఏయ్య ప్రసాద్, కొరబోయినా భారత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ వేడుకలు

**మిరుదొడ్డి, డిసెంబరు 28, ప్రభాతవార్త :**

మిరుదొడ్డి మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మనన చెన్నై భూపాల్‌గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. పేద సంక్షేమానికి సిఎం రేవంత్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మద్దెల సుదర్శన్, పార్టీ నాయకులు నేరెళ్ల కిష్టాగౌడ్, చెన్నై నాంపల్లి, మల్యాపురం నరసింహులు, చిన్నగల్ల బాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం

పుల్‌కల్, డిసెంబరు 28, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పుల్‌కల్ గ్రామానికి చెందిన చాకలి నాగమ్మ మృతి చెందడంతో గ్రామ సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి మృతురాలి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుంచి గ్రామంలో మృతి చెందిన నలుగురు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేసినట్లు సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాసచారి, ఉప సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, నాయకులు చిరంజీవి శేఖర్‌రెడ్డి, చిరంజీవి మల్లారెడ్డి, డప్పూరి కృష్ణయ్య, వార్డు సభ్యులు డప్పూరి సులోచన, చాకలి భారతమ్మ, రాములు, కనిగిరి మల్లేశం, మొహమ్మద్ అబిక్, కమ్మ కంకోల్ వినోద చంద్రయ్య, బెస్త శ్రీనివాస్ ముదిరాజ్, మంగలి రాజారాం, పెద్దాపురం లక్ష్మయ్య, ఇస్మాయిల్, లక్ష్మణ్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## చౌటకూరులో కాంగ్రెస్ నేతల నిరసన



**చౌటకూరు/పల్‌కల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** గ్రామీణ ఉపాధి హామి పథకంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు భగ్గుంటూ వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ అధిష్టానం పిలుపు మేరకు ఆదివారం కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన చౌటకరు, పుల్‌కల్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ధ్వంద వైఖరిని విడనాడాలని నాయకులు డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వ కుట్రలు పన్నుతోందని, విషయాన్ని గ్రామీణ ప్రజానికానికి తెలియచేయాల్సిన అవసరం కాంగ్రెస్‌పై ఉందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆత్మ కమిటి చైర్మన్ మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎం దుర్గారెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ ఆర్ రామచంద్రారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కలాలి రామాగౌడ్, గ్రామ కమిటి అధ్యక్షులు వర్కల రమేష్, ఆలయ కమిటి చైర్మన్ భానూరి లక్ష్మణ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పార్కుల రామ్‌రెడ్డి, అనుసూజ రాజశేఖర్, రామచంద్రారెడ్డి, చంటి గీతారాణి రమేష్, శ్రీనివాస్, నాయకులు లక్ష్మణ్, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు అంజయ్య, బోయిని శ్రీనివాస్, వర్కల రమేష్, దిగోల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్‌ఎంసి ఎన్నికల్లో బిజెపిదే గెలుపు

**రామచంద్రాపురం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకుని పంచాయితీ ఎన్నికల్లో ప్రచారం చేసినా చెప్పుకోదగ్గ ఫలితాలను అందుకోలేకపోయారని, దేశ చరిత్రలో సిఎం పంచాయితీ ఎన్నికల్లో ప్రచారం చేయడం రేవంత్‌రెడ్డికి చెల్లిందని ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డిలు విమర్శించారు. గడ్డపోతారం మున్సిపాలిటి పరిధిలోని కాజిపల్లికి చెందిన యువకులు, ఆయా పార్టీల నాయకులు ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి సమక్షంలో బిజెపిలో చేరగా గోదావరి అంజిరెడ్డి పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గోదావరిలు మాట్లాడుతూ గతంలో 8వేల స్థానాల నుంచి 2 వేల స్థానాలకు బిఆర్ఎస్ పడిపోయిందన్నారు. బిజెపి 163 స్థానాల నుంచి 1000 స్థానాలకు ఎగబాకిందన్నారు. గ్రామాల అభివృద్ధిబిజెపితోనేసాధ్యమనిగ్రామీణప్రజలునమ్మి సర్పంచ్‌లను ఎన్నుకున్నారన్నారు. రానున్న మున్సిపల్, జీహెచ్‌ఎంసి ఎన్నికల్లో బిజెపి మెజార్టీ స్థానాలను కైవశం చేసుకోవడం తధ్యమన్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, బొల్లారం మండలఅధ్యక్షులు కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే

**రామచంద్రాపురం, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయ అభివృద్దికి తన వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే ఆలయ కమిటి బాధ్యులకు సూచించారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండేలా కరుణించాలని స్వామి వారిని వేడుకున్నామన్నారు. కురుమ సంఘం నాయకులు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లలితా సోమిరెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, నాయకులు రాగం దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, ఆలయకమిటి ప్రతినిధులు, కురుమసంఘం నాయకులు పాల్గొన్నారు.

### తుర్కపల్లి భూలక్ష్మి మాతను దర్శించుకున్న నూతన సర్పంచ్ లు

**ప్రభాతవార్త , నారాయణఖేడ్ డిసెంబర్ 28:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి లో వెలసిన భూలక్ష్మి ్మ మాతను నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మనూర్ మండలం ఎల్గయ్ గ్రామ నూతన సర్పంచ్ శివాజీ రావు తన ప్రత్యర్థి అయినా బి ఆర్ స్ మనూర్ మండల్ ప్రసిడెంట్ విట్టల్ రావు పై 285 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు అలాగే నారాయఖేడ్ మండలం తుర్కపల్లి సర్పంచ్ మల్కారెడ్డి ప్రతాప్ రెడ్డి బి ఆర్ స్ నారాయణఖేడ్ మండల్ ప్రసిడెంట్ పరమేష్ పై 137 ఓట్లు మెజార్టీ తో గెలుపొందారు అలాగే తుర్కపల్లి తండా సర్పంచ్ బి ఆర్ స్ అభ్యర్థి పై భారీ మెజార్టీ తో గెలిచినా సందర్భంగా అందరు కలిసి తమ ఉప సర్పంచ్ లను మరియు వార్డు మెంబర్స్ తో పాటు తుర్కపల్లి భూ లక్ష్మి ్మ మాతను దర్శికున్నారు ఈరు గ్రామాల సర్పంచ్ లు భూ లక్ష్మి ్మ ఆలయ అభివృద్ధి కి తమ వంతు సహకారం చేస్తాము అని అన్నారు వచ్చిన సర్పంచ్ లకు మరియు ఉప సర్పంచ్ లకు వార్డు సభ్యులకు డాక్టర్ బోయిని విట్టల్ రిటైడ్ సివిల్ సర్జన్ పూల మాల శాలువాలతో సన్మానం చేశారుఈ కార్యక్రమం లో ఎల్గొయ్ తుర్కపల్లి తుర్కపల్లితండా గ్రామస్తులు పెద్దలు యువకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ప్రజా ప్రభుత్వం

**కొమురవెల్లి, డిసెంబరు 28, ప్రభాతవార్త :**

జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెరుగు శ్రీనివాస్, లింగంపల్లి కనకరాజులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం అనే విలువలతో దేశాన్ని ముందుకు నడిపిందన్నారు.

ప్రజల హక్కులు, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మెరుగు కృష్ణ, లింగంపల్లి శ్రీనివాస్, సార్ల లింగం, స్వాములపల్లి రమేష్, శెట్టిపల్లి విజేందర్, ఎల్లయ్య, ఎరుపుల రాజు, ఎరుపుల కృష్ణ, మల్లం శీను, శ్రీకాంత్, నర్సింలు, కనకరాజు, కనకయ్య, గీస లింగయ్య పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం